KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 | సంచిక :68 | గురువారం , 06 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 | వెల: 3 రూ/-

### మరోసారి కేటీఆర్ పై

# రేవంత్ అనుచిత వ్యాఖ్యలు

### కేటీఆర్ ఏమైనా ఆత్మహత్య చేసుకుంటున్నాడా..?



హైదరాబాద్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్ ):తెలంగాణలో త్వరలో ఉపఎన్నికలు రానున్నాయని.. అందరూ సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాగా.. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా.. మంగళవారం (ఫిబ్రవరి 04న) రోజున కమిటీ హాల్‌లో కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. తన ఛాంబర్‌కు వెళ్తున్న సమయంలో.. మీడియాలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో ఉపఎన్నికలు వస్తాయని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి మీడియా ప్రతినిధులు తీసుకెళ్లగా.. తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్రంలో ఉపఎన్నికలు రావని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. "కేటీఆర్ ఏమైనా ఆత్మహత్య చేసుకుంటున్నాడా.. సిరిసిల్లకు ఉపఎన్నిక రావటానికి..?" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

2లో

### ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి

# బుజ్జగింపులు?



హైదరాబాద్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్ ):తెలంగాణ అధికార పార్టీలో బుజ్జగింపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేల వర్గరాజకీయాలు రసవత్తరంగా మారాయి. రాష్ట్రంలో రాజకీయ గణాంకాలు శరవేగంగా మారుతున్నాయి. గతకొన్ని రోజులు క్రితం 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీక్రెట్‌గా సమావేశమైన విషయం తెలిసిందే. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ నాయకులే ఆ పార్టీ విధివిధానాలకు తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు.

మర్రి చెన్నారెడ్డి హూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో గురువారం ముఖ్యమంత్రి చర్చలు జరపనున్నారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్ మున్షి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు సమావేశంలో పాల్గొననున్నారు. మొత్తం పార్టీ ఎమ్మెల్యేలను నాలుగు వర్గాలుగా విభజించి వారితో మాట్లాడనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతంపై చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీలోని నాయకుల మధ్య ఉన్న మనస్పర్థలు పరిష్కరించనున్నారు.

2లో

### తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్..

### అకౌంట్లలో డబ్బులు జమ



హైదరాబాద్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్ ):తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త వినిపించింది. జనవరి 26వ తేదీన లాంఛనంగా ప్రారంభించిన రైతు భరోసా పథకం కింద.. ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని.. ఆ రోజు ఎంపిక చేసిన గ్రామాల్లోని అన్నదాతలకే అందించింది. అయితే.. మిగతా రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వేళ.. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త వినిపించారు.

### అభిషేక్‌తో నాకు పోలికేంటి..

### శుబ్‌మన్ గిల్ సీరియస్

7లో

### హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకు అరెస్ట్ చేయొద్దు

### - హైకోర్టు



2లో

# ఢిల్లీ పీఠం బీజేపీదే




దేశ రాజధాని ఢిల్లీలో ఓటింగ్ ముగిసింది. 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరిగాయి. సాయంత్రం 5 గంటల వరకు 57.70శాతం ఓటింగ్ నమోదైంది. ఓటింగ్ ముగిసిన నేపథ్యంలో పలు సంస్థలను ఎగ్జిట్ పోల్స్ వివరాలను ప్రకటించాయి. ఈ సారి ఢిల్లీ పీఠం బీజేపీదేనని మెజారిటీ సంస్థల ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. జేవీసీ పోల్ బీజేపీకి 39-45, ఆమ్ ఆద్మీ పార్టీకి 32-31, కాంగ్రెస్‌కు 0-2 సీట్లు వస్తాయని అంచనా వేసింది. టైమ్స్ నౌ బీజేపీకి 39-45, ఆప్‌కి 22-31, కాంగ్రెస్‌కు 0-2 సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్స్‌లో పేర్కొంది. మ్యాట్రిక్స్ సంస్థ ఆప్‌కు 32-37, బీజేపీకి 35-40, కాంగ్రెస్‌కు 0-1 వస్తాయని అంచనా వేసింది. చాణక్య స్ట్రాటజీ సర్వే ఆప్‌కు 25-28, బీజేపీకి 39,45, కాంగ్రెస్‌కు 2-3 సీట్లు వస్తాయని చెప్పింది. పీపుల్స్ పల్స్ కాంగ్రెస్‌కు ఆప్‌కు 10-19, బీజేపీకి 51-60 వస్తాయని అంచనా వేసింది. పీపుల్స్ ఇన్‌సైట్ ఆప్‌కు 25-29, బీజేపీకి 40-44, కాంగ్రెస్‌కు 0-ఒక స్థానాల్లో గెలిచే అవకాశాలున్నాయని అంచనా వేశాయి.

2లో

### రాహుల్ గాంధీ నీ పేరును

# ఎలక్షన్ గాంధీగా మార్చుకో

### - కేటీఆర్



ఏడాదిగా విఫలమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దేనిపైనా స్పష్టతలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ సర్కార్ పచ్చి అబద్ధాలను ప్రచారం చేసిందన్నారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ వంద శాతం అబద్ధమని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, గ్యారంటీలు, డిక్లరేషన్లన్నీ బూటకమని తేలిపోయాయని చెప్పారు. ఆయన తన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకుంటే మంచిదని ఎక్స్ వేదికగా విమర్శించారు.'నిన్నటి అసెంబ్లీ సమావేశం.. తెలంగాణ ప్రజలకు రెండు విషయాలు స్పష్టం చేసింది. ఏడాది కాలంగా పూర్తిగా విఫలమవుతున్న ప్రభుత్వానికి దేనిపై కూడా స్పష్టత లేదు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా అబద్ధాలను ప్రచారం చేసింది. అసెంబ్లీలో సమర్పించిన డేటాపై రాష్ట్ర సర్కారుకు ఏమాత్రం క్లారిటీ లేదు.

2లో


### రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు..



2లో

## నేటిమాట

ప్రశాంతమైన మనసే విలువైన సంపద



- రమణ మహర్షి

### త్రివేణీ సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానాలు




ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అంతకు ముందు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మోదీ యమునా నదిలో బోటు షికారు చేశారు. అరైల్ ఘాట్ నుంచి సంగం ఘాట్ వారకూ బోటులో ప్రయాణించారు.

2లో

# వివేక్ కుట్రతో

### మాదిగలకు మళ్లీ అన్యాయం

### వర్గీకరణ మందకృష్ణ ఆగ్రహం



పభుత్వం ప్రకటించిన ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణ మాదిగ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు 11 శాతం రిజర్వేషన్ దక్కాల్సి ఉండగా.. 2 శాతం తగ్గించారన్నారు. మాదిగలను చేర్చిన గ్రూప్-2కు 9 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సరి చేయాలన్నారు. వెనుకబాటును ప్రమాణికంగా తీసుకుంటే తామను తప్పక పరిగణలోకి తీసుకోవాల్సి ఉందన్నారు. మొదటి గ్రూపుకు వెనుకబాటు ఆధారంగా ఒక శాతం ఇచ్చారన్నారు. పంబాల కులం అడ్వాన్స్డ్ అని అన్నారు. వారిని తీసుకువచ్చి అత్యంత వెనుకబాటకు గురైన కులాల జాబిలాలో చేర్చడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ గంటా చక్రపాణి కుట్ర ఇందులో ఉందని ఆరోపించారు.

2లో

### కాంగ్రెస్ నుండి

# తీన్మార్ మల్లన్న సస్పెండ్?



ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ చర్యలకు సిద్ధమైంది. ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది పార్టీ లైన్ క్రాస్ చేసి.. కులగణన సర్వే నివేదికకు నిప్పు పెట్టడంతో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇచ్చింది. అలాఎందుకు చేయాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. మల్లన్న ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకుండా ఆయనపై వేటు తప్పదనే సంకేతాలు వినిపిస్తున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

2లో

# మరోసారి కేటీఆర్ పై రేవంత్ అనుచిత వ్యాఖ్యలు

## కేటీఆర్ ఏమైనా ఆత్మహత్య చేసుకుంటున్నాడా..?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,05ఫిబ్రవరి(క్రాంతిన్యూస్): ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ ఇప్పటికే నోటీసులు జారీ చేశారని.. మీడియా ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకురాగా.. అదంతా ప్రొసీజర్‌లో భాగమేనని రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కులగణన, ఎస్సీ వర్గీకరణకు పూర్తి భారతదేశానికి తెలంగాణ నుంచి రోడ్‌మ్యాప్ ఇస్తున్నామన్నారు. ఈ రెండింటి విషయంలో తాము చేసిన పని ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటానికి అవకాశం ఉందని తెలిపారు. సభలో ప్రవేశపెట్టే ఈ కులగణన సర్వే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎప్పుడైనా రెఫరెన్స్‌గా అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేవన్న రేవంత్ రెడ్డి.. వారిని కనీసం పరిగణనలోకి కూడా తీసుకోవట్లేదని చెప్పుకొచ్చారు. కీలకమైన రెండు అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అన్నారు. తాము 88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

కోర్టు ఇచ్చిన క్రిమిలేయర్‌ను తమ ప్రభుత్వం తిరస్కరించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు బీసీ రిజర్వేషన్లపై కమిషన్‌ను నియమించామని.. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం చేసినట్లు చెప్పుకుంటున్న సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఎక్కడుందో కూడా తెలియదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము ఎన్నికల కోసం కులగణన చేయలేదని.. అభివృద్ధి ఫలాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# రాహుల్ గాంధీ నీ పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకో - కేటీఆర్



మొదటి పేజీ తరువాయి

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి ఎంతమాత్రం లేదని నిన్నటితో తేలిపోయింది. రిజర్వేషన్ల అంశంపై నిస్సిగ్గుగా కాంగ్రెస్ యూటర్న్ తీసుకుంది. కేంద్రంపైకి నెపం నెట్టి తప్పించుకోవాలని పన్నాగం వేసింది. రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, చెప్పిన గ్యారంటీలు, చేసిన డిక్లరేషన్నీ బూటకమని తేలిపోయింది. అబద్ధాలు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధిపొందడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకున్న రాహుల్ గాంధీ తన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకుంటే మంచిది. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ వంద శాతం అబద్ధం. ఈ సర్కారు నిబద్ధత వంద శాతం నకిలీ' అంటూ ట్వీట్ చేశారు.

# వివేక్ కుట్రతో మాదిగలకు మళ్లీ అన్యాయం

మొదటి పేజీ తరువాయి



## వర్గీకరణ మందకృష్ణ ఆగ్రహం

మన్నే అనే కులం కూడా అభివృద్ధి చెందిన కులమేనన్నారు. అత్యంత వెనుకబాటుకు గురైన కులాల జాబితాలో వీరిని చేర్చడం అవకాశాలను దోచుకోవడం కోసమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడానికి సర్వశక్తులను ఒడ్డారన్నారు. కానీ ఇది ఆగదని మాదిగల ప్రాతినిధ్యం తగ్గించేందుకు కుట్ర పన్నారన్నారు. అందుకే తమకు రావాల్సిన 11 శాతం రిజర్వేషన్లను 9కి తగ్గించారని ధ్వజమెత్తారు. ఎస్సీల్లో మూడో అత్యధిక జనాభా కలిగిన నేతకాని కులాన్ని మాలలు ఉన్న గ్రూపులో కలపడం కూడా కుట్రేనన్నారు. వారి అవకాశాలు దోచుకోవడానికే ఇలా చేశారన్నారు.

## దామోదర్ ఫెయిల్.. వివేక్ సక్సెస్

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని.. ముందుకు సాగుతుండడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ వర్గీకరణ చేసిన విధానం అశాస్త్రీయంగా ఉందన్నారు. జనాభా, వెనుకబాటుతాన్ని సరిగా చూడలేకపోయారని ఫైర్ అయ్యారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇప్పించడంతో దామోదర్ విఫలం అయ్యాడని ఆరోపించారు. మాలలకు ఉన్న దాని కన్నా ఎక్కువ రిజర్వేషన్లను ఇప్పించడంలో వివేక్ సక్సెస్ అయ్యాడన్నారు. నేతకాని వాళ్లను మాలలతో కలపడంతో ఆయన కుట్ర ఉందన్నారు. కానీ మాదిగలకు రావాల్సిన వాటా సాధించడంలో దామోదర్ ఫెయిల్ అయ్యాడన్నారు. ఈ పరిస్థితుల్లో మాదిగ ప్రతినిధిగా దామోదర్ ను చూడడం లేదన్నారు.

# ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి బుజ్జగింపులు?

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా పార్టీ ఫిరాయించిన 10 ఎమ్మెల్యేలు దానం నాగేందర్ ఇంట్లో బుధవారం భేటీ అయ్యారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుప్రీం కోర్టు నోటీసులు పంపింది. గతంలోనే ముగ్గురిని అనర్హులుగా ప్రకటించాలని వేసిన పిటిషన్, తాజాగా మరో ఏడుగురిపై కూడా పిటిషన్ వేశారు. ఫిబ్రవరి 14న సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ ఉంది. దానికి సంబంధించి ప్రభుత్వ సలహాదారు వేం రెడ్డి నరేందర్ రెడ్డితోపాటు చర్చలు జరిపారు.

# కాంగ్రెస్ నుండి తీన్మార్ మల్లన్న సస్పెండ్?

మొదటి పేజీ తరువాయి

కాగా, తీన్మార్ మల్లన్న వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. గత కొంత కాలంగా సొంత పార్టీపైనే ఆయన విమర్శలు గుప్పిస్తున్నారు. హనుమకొండలో జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరీ సభలో సంచలన కామెంట్స్ చేసారు. రేవంత్ రెడ్డి చివరి ఓసీ ముఖ్యమంత్రి అని అన్నారు. రెడ్లపై అనుచిత కామెంట్స్ చేశారు. ఇక ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణనపైనా సంచలన కామెంట్స్ చేశారు. బీసీ కులగణన తప్పుల తడక అని.. బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరిగే సూచనలు లేవని.. సర్వే నివేదిక పత్రులను తగులబెట్టాడు. ఈ నేపథ్యంలోనే ఆయనపై చర్యలకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఉపక్రమించింది.

మలన్న వ్యవహార శైలిపై మంత్రి సీతక్క కీలక కామెంట్స్ చేశారు. మల్లన్న కోసం తాము చాలా కష్టపడ్డామని.. అందుకు తమకు బాధగా ఉందన్నారు. తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీనా? కాదా? అనేది ఆయనే డిసైడ్ చేసుకోవాలని సూచించారు. పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలన్నారు. కులగణన సర్వే సరిగా లేదని మల్లన్న మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. కులగణనపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే పార్టీ వేదికల మీద మాట్లాడాలే కానీ.. ఇలా బహిరంగంగా మాట్లాడటం, వాటిని కాల్చివేయం మంచిది కాదని హితవు పలికారు.

మల్లన్న సంగతి పార్టీనే చూసుకుంటుందన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి ఓర్వలేక దీనిని అడ్డుకోవాలనే కొందరు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీల లెక్క 56 శాతానికి పైగా తేలిందని.. ఎక్కడా ఎవరికీ కూడా నష్టం జరగలేదని సీతక్క వ్యాఖ్యనించారు. మేక వన్నె పులిలా బీఆర్ఎస్ నేతలు బీసీల హక్కులను అడ్డుకుంటున్నారని ఆమె తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.

# హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకు అరెస్ట్ చేయొద్దు - హైకోర్టు



గత బీఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే .ఈ క్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించాడని ఆరోపిస్తూ చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు హరీష్‌రావుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఫిబ్రవరి 12 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది.

హరీష్‌రావుకు గతంలోనే హైకోర్టు పగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశించింది. ఈనెల 12న తమ లాయర్‌తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టునుంచి అనుమతి తీసుకోవడంతో హైకోర్టు అంగీకరించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్ట్ అయిన మాజీ డీసీపీ రాధాకిషలుమార్లు పొడిగిస్తూ వస్తోంది. తాజాగా మరోసారి పొడిగించింది. ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగ్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావులకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

ఈ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, సస్పెండ్ అయిన అదనపు ఎస్పీలు ఎం తిరుపతన్న, ఎన్ భుజంగరావు, మాజీ డీసీపీ (టాస్క్ ఫోర్స్) రాధా కిషన్ రావులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్‌పై ఉన్న భుజంగరావు మినహా మిగిలిన నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఇటీవలే ఈ కేసులో అదనపు ఎస్పీ ఎం తిరుపతన్న రెగ్యులర్ బెయిల్‌పై విడుదల అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఎన్ భుజంగరావు, మాజీ డీసీపీ( టాస్క్ ఫోర్స్)రాధా కిషన్ రావులకు బెయిల్ లభించింది. అయితే బెయిల్‌కు సంబంధించి పలు కండీషన్లు విధించారు న్యాయమూర్తి. లక్ష చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని అలాగే పాస్ పోర్టు స్వాధీనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాలని...సాక్ష్యులను ప్రభావితం చేయరాదని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు.

# తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,05ఫిబ్రవరి(క్రాంతిన్యూస్): ఈరోజు (ఫిబ్రవరి 05) నుంచి రైతు భరోసా డబ్బులను అన్నదాతల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను రేవంత్ రెడ్డి సర్కార్ ప్రారంభించిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రైతుల అకౌంట్లలోకి ఇవ్వాళ్టి నుంచి రైతుభరోసా డబ్బులు జమ చేస్తున్నట్లుగా తెలిపారు. మొదటగా.. ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు అంటే.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17.03 లక్షల మంది అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమవుతాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

అయితే.. జనవరి 26వ తేదీన రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి సర్కార్.. మార్చి 31 నాటికి అన్నదాతల అకౌంట్లలోకి పెట్టుబడి సాయాన్ని జమ చేసే ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొంది. అయితే.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా.. ఇప్పటికే పలు జిల్లాల్లో రైతు భరోసా డబ్బుల పంపిణీ నిలిచిపోయింది. ఈ క్రమంలో.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. రైతు భరోసా లబ్ధిదారులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే ఖాతాల్లో డబ్బులు వేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా 563 గ్రామాల్లో రైతు భరోసా పథకంతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే.. ఈ పథకాలు ప్రారంభించిన తర్వాతి రోజు (జనవరి 27) నుంచే లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమయ్యే ప్రక్రియ మొదలైంది. ఆరోజు వేసిన వారికి కాకుండా.. మిగిలిన గ్రామాల్లో రోజు విడిచి రోజు 40 రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు రేవంత్ సర్కార్ ప్లాన్ చేసింది. అయితే.. మధ్యలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావటంతో కొన్ని ప్రాంతాల్లో రైతు భరోసాకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. కాగా.. తిరిగి రైతు భరోసా డబ్బుల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు..

బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ బడ్జెట్ 2025 సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సోనియా గాంధీని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై 21 మంది బిజెపి ఎంపీలు పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈ సంఘటన తర్వాత, రాష్ట్రపతి గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఆమెను కాంగ్రెస్ సహించలేకపోతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దేశంలోని అత్యున్నత పదవిలో ఒక సాధారణ, పేదచ గిరిజన మహిళను సహించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ ఉన్నత వర్గాలకు అసౌకర్యంగా ఉందని బిజెపి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు విమర్శిస్తున్నాయి.. అయితే, కాంగ్రెస్ దీనిని బిజెపి కుట్రగా అభివర్ణించింది.

వాస్తవానికి బడ్జెట్ సమావేశాలు.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి.. రాష్ట్రపతి ముర్మ ప్రసంగంపై సోనియా గాంధీ మీడియా వేదికగా స్పందిస్తూ..“ రాష్ట్రపతి చివరి నాటికి చాలా అలసిపోయారు.. ఆమె మాట్లాడలేకపోయారు.. పూర్ ఉమెన్” అంటూ పేర్కొన్నార. సోనియా గాంధీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత గందరగోళం చెలరేగింది. అవమానకరమైన వ్యాఖ్యలుగా అభివర్ణించిన రాష్ట్రపతి భవన్

సోనియా గాంధీ ప్రకటన తర్వాత, రాష్ట్రపతి భవన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.. సోనియా గాంధీ ఆ వ్యాఖ్యలను అవమానకరమైనదిగా, రాష్ట్రపతి పదవి గౌరవానికి హాని కలిగించేదిగా అభివర్ణించింది. సత్యం కంటే గొప్పది ఏదీ లేదని రాష్ట్రపతి భవన్ పేర్కొంది.. రాష్ట్రపతి ఏ సమయంలోనూ అలసిపోయినట్లు కనిపించలేదు. నిజానికి, ఆమె తన ప్రసంగంలో చేసినట్లుగా, అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడటంలో ఎప్పుడూ అలసిపోమని ఆమె నమ్ముతారు.. ఈ నాయకులకు హిందీ వంటి భారతీయ భాషల జాతీయాలు, ఉపన్యాసాలు తెలియకపోవచ్చు.. అందువల్ల వారు తప్పుడు అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారని రాష్ట్రపతి కార్యాలయం విశ్వసిస్తోంది. ఏదేమైనా, ఇలాంటి వ్యాఖ్యలు చెడు అభిరుచి గలవి.. దురదృష్టకరం, పూర్తిగా ఆమోదయోగ్యం కానివి.. అంటూ పేర్కొంది.

సభలో మాట్లాడిన ప్రధాని మోదీ..

కాంగ్రెస్ రాజకుటుంబం రాష్ట్రపతిని అవమానించేలా వ్యవహరించిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గిరిజనుల గురించి కాంగ్రెస్ ఏమనుకుంటుందో మరోసారి చూపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పూర్ ఉమెన్ (పేద మహిళ) అని పిలిచి సోనియా గాంధీ గిరిజనులను అవమానించారు.. అంటూ మోదీ పేర్కొన్నారు.

గతంలో కూడా నోరు జారిన కాంగ్రెస్ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి..

జూలై 2024లో.. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపత్ని అంటూ సంబోధించారు. ఆమెను 'రాష్ట్రపత్ని' అని సంబోధించినప్పుడు సభ లోపల, వెలుపల తీవ్ర గందరగోళం చెలరేగింది. ఆ సమయంలో కూడా, ముర్మ గిరిజన సమాజం నుంచి వచ్చారని%ొ% అందుకే కాంగ్రెస్ ఆమెను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తోందని బిజెపి ఆరోపించింది. అధిర్ రంజన్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది.. అతని ప్రకటన గిరిజన సమాజంలోని అత్యున్నత స్థాయి మహిళను అవమానించిందని పేర్కొంది. అయితే, చౌదరి తన పేలవమైన హిందీని ఉటంకిస్తూ క్షమాపణలు చెప్పారు.. కానీ అతని నేపథ్యం కారణంగా కాంగ్రెస్ ఇలా తరచూ చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి..

# ఢిల్లీ పీఠం బీజేపీదే

మొదటి పేజీ తరువాయి

70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీలో మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. ఈ సారి మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి బరిలోకి దిగారు. కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్, బీజేపీకి చెందిన ప్రవేశ్ వర్మ సైతం ఇదే స్థానం నుంచి బరిలోకి దిగారు. ఢిల్లీ సీఎం అతిషి మర్లేనా కల్కాజీ స్థానం నుంచి మళ్లీ బరిలోకి దిగారు. ఈ స్థానం నుంచి బీజేపీ నుంచి రమేశ్ బిధురి పోటీ చేస్తున్నారు.

## 2015 ఎగ్జిట్ పోల్స్ ఇలా..

2015 అసెంబ్లీ ఎన్నికల్లో, ఆరు సర్వే ఏజెన్సీల ఎగ్జిట్ పోల్స్ ఆమ్ ఆద్మీ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందని చెప్పాయి. అయితే, ఏ ఎగ్జిట్ పోల్స్ కూడా ఆప్ కు భారీ విజయాన్ని అంచనా వేయలేకపోయాయి. కేజ్రీవాల్ నేతృత్వంలోని పార్టీ 45 సీట్లు గెలుచుకుంది. బీజేపీకి 24 సీట్లు, కాంగ్రెస్ కేవలం ఒక సీటు మాత్రమే గెలుస్తుందని అంచనా వేసింది. యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ మాత్రం ఆప్ గరిష్ఠంగా 53 సీట్లు గెలిచింది. ఇండియా టీవీ-సీ ఓటర్ సర్వే కనీసం 35 సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. అయితే, ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎన్నికల్లో ఆప్ 67 సీట్లలో విజయం సాధించింది. బీజేపీకి కేవలం మూడు స్థానాలకు పరిమితమైంది.


## 2020లో ఇలా..

2020లో జరిగిన ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి 62 స్థానాల్లో గెలుపొందింది. బీజేపీకి ఎనిమిది సీట్లు రాగా, కాంగ్రెస్ ఒక్క స్థానంలోనూ గెలువలేకపోయింది. ఎగ్జిట్ పోల్స్ ప్రభావం మరోసారి ఫలితాల్లో కనిపించింది. ఎనిమిది సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. అన్ని ఎగ్జిట్ పోల్స్ లో ఆమ్ ఆద్మీ పార్టీ మెజారిటీ సాధిస్తుందని చెప్పాయి. ఢిల్లీ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్స్ వాస్తవ ఫలితాలకు కొద్దిగా దగ్గరా వచ్చాయి. ఆప్ పార్టీ 59-68 సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. ఈ ఎగ్జిట్ పోల్‌లో బీజేపీకి సగటున 15 సీట్లు వస్తాయని అంచనా వేయగా.. ఆ పార్టీకి కేవలం 8 సీట్లు మాత్రమే వచ్చాయి. చాలా సర్వే సంస్థలు కాంగ్రెస్ సున్నా నుంచి ఒక సీటు మాత్రమే వస్తాయని చెప్పగా.. కాంగ్రెస్ ఖాతా సైతం తెరువలేకపోయింది.




# త్రివేణీ సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానాలు

మొదటి పేజీ తరువాయి



అనంతరం సంగంఘాట్ వద్ద నదీ స్నానాలు ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా త్రివేణీ సంగమం వద్ద మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన చేయనున్నారు. అనంతరం సాధు సంతువులతో సమావేశం కానున్నారు. మహా కుంభ్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష కూడా నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

కాగా, మహా కుంభమేళా 24వ రోజు కొనసాగుతోంది. ఈ కుంభమేళాలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. గంగ, యమున, సరస్వతి సదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 39 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు.

జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకూ 39 కోట్ల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు యూపీ అధికారులు తెలిపారు. ఇక ఇవాళ ఉదయం 37 లక్షల మందికిపైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించినట్లు పేర్కొన్నారు. అందులో 10 లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు వెల్లడించింది. కాగా, సంక్రాంతి సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగే ఈ కుంభమేళాలకు దాదాపు 50 కోట్ల మంది హాజరవుతారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది.

# ఆటో కార్మికులకు ఇస్తానన్న 12 వేల రూపాయలు తక్షణమే ప్రకటించాలి

## తెలంగాణ రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : బుధవారం స్థానిక శేషగిరి భవన్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలి అధికారంలోకొచ్చి 13 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆటో కార్మికులకి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హామీని తక్షణమే అమలు చేయాలి,అదే విధంగా ఆటో కార్మికులకు వ్యక్తిగత భీమా సౌకర్యం యాక్సిడెంట్, భీమా సౌకర్యం కల్పించి ఆటో కుటుంబాలని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం వలన ఆటో మోటార్ కార్మికులు కిరాయిలు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఫైనాన్సుల్ కట్టలేక ఫైనాన్స్ సంస్థలు ఆటోలు లకపోతున్న మనోధ్ధార్యంతో ఉండి వారి కుటుంబాలను పోషించుకుంటూ ప్రభుత్వంపై ఆధారపడకుండా జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు ఆటోనగర్ తక్షణమే ఏర్పాటు చేసి ఆటో విడిభాగాలు తక్షణమే ప్రభుత్వమే ఆటోమొబైల్ షాపులు ఏర్పాటు చేసి సరసమైన ధరలకు ఆటో కార్మికులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆటో కార్మికులకు ఇస్తానన్న 12000 తక్షణమే అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గాన్ని ముఖ్యమంత్రి ని కోరారు ఈ కార్యక్రమంలో బత్తుల సత్యనారాయణ బడుగు భాస్కర్ జనార్ధన్ ఆరెల్లి కృష్ణ నరసింహ లక్ష్మణ్ రాజు కోటి రామరాజు చింటూ రాంబాబు మధు తదితరులు పాల్గొన్నారు

# కొండపర్తి గ్రామ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా ప్రతినిధి,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) :గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన కొండపర్తి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్ అంగన్వాడి భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశిలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో 79 బిపిఎల్ గృహాలు ఉన్నాయని, 370 మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యవసాయం చేసుకొనుటకు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మిక, వ్యవసాయ సంక్షేమానికి నిధులు కేటాయించాలి.

## ఐ కృష్ణ "ఐ ఎఫ్ టి యు" రాష్ట్ర అధ్యక్షులు, (ఏ ఐ కె ఎమ్ ఎస్)"నాయకులు మెరుగు చంద్రయ్య





రామగుండం,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే ఎం) జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపుమేరకు ఐ ఎఫ్ టీ యు మరియు అఖిల భారత రైతు కూలి సంఘం(ఎ ఐ కె ఎం ఎస్) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గోదావరిఖని పైలాన్ చౌరస్తా లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లిఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, మరియు ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మెరుగు చంద్రయ్య లు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో కార్మిక, వ్యవసాయ రంగాలను పట్టించుకోక పోవడం, కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు బట్టబయలు అయినాయని అన్నారు. నాలుగు లేబర్ కోట్స్ ను రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా పరిశ్రమలలో పనిచేసే కార్మికునికీ కనీస వేతనం 26,000 రూ,,లు నిర్ణయించి అమలు చేయాలని 8. గంటల పని దినాన్ని పరిరక్షించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కుదించారని దీన్ని 200 పని దినాలు చేయాలని అదేవిధంగా 600/-రూ,,లు రోజు వారి కూలీ ఇవ్వాలని దీన్ని బడ్జెట్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ "బడ్జెట్" స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని దీన్ని తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు, ఏ ఐ కే ఎం ఎస్ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు ఏ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్, కే మల్లేష్, ఈ రాజేందర్, జి మల్లేశం, ఐ రాజేశం, ఎం దుర్గయ్య, ఎం రాజేందర్, ఎం కొమరయ్య, ఎడ్ల రవికుమార్, పి రమేష్, ఎస్ ప్రసాద్, కే ఎల్లయ్య, పీ మొడయ్య, ఐ సాంబయ్య, ఎస్ అన్వేష్. తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దలకు, మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు

## ములుగు కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు





ములుగు జిల్లా ప్రతినిధి,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు, స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి వీరాభిమాని, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మొదట తన రాజకీయ గురువు స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళు లర్పించి, ఆశీర్వాదం తీసుకొని , అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి హరినాధం, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, అనంతరం సహచర తెలంగాణ ఉద్యమకారులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, కుక్కల నాగరాజు ముదిరాజ్, భూమ నరేష్ ముదిరాజ్, మేకల రమేష్ ముదిరాజ్, కోగిల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా కోగిల రాంబాబు'కు శాలువా కప్పి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నాకు ఈరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దలకు, మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కరెంటుకు జంతువు ప్రాణం మనిషి ప్రాణం అనే తేడా ఉండదు

## ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



ములుగు జిల్లా ప్రతినిధి,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : కరెంటుకు జంతు ప్రాణం మనిషి ప్రాణం మన తేడా ఉండదు అది ఎవరి ప్రాణాలైనా తీస్తుంది. అని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరిష్ అన్నారు. పంటచేలలో పంట రక్షణ కొరకు ఏర్పాటు చేసే కరెంటు తీగలు మనుషుల ప్రాణాలు తీస్తున్నాయని ప్రజలకు అవగాహన వచ్చే విధంగా బుధవారం ఉదయం ములుగు జిల్లా ఎస్పీ పోస్టర్ను ఆవిష్కరించారు. మనుషుల ప్రాణాలు తీస్తున్న కరెంటు తీగలను పంట పొలాల చుట్టూ ఏర్పాటు చేస్తే , సెక్షన్ 105 బిఎన్ఎస్ కింద 10 సంవత్సరాలు జైలు శిక్ష,ఎలక్ట్రిసిటీ యాక్ట్ సెక్షన్ 135 ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష, వైల్డ్ లైఫ్ ప్రొడక్షన్ ఆక్ట్ ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ , సిఐ శంకర్ , ములుగు ఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


# ప్రైవేట్ పాఠశాలలకు పదవ తరగతి ఎగ్జామ్స్ సెంటర్ను రద్దు చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ



కాటారం,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : జయశంకర్ భూపాలపల్లి కాటారం మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు పాఠశాలలకు పదవ తరగతి ఎగ్జామ్ నిర్వహించే సెంటర్లను అనుమతి%శీ%చ రాదని దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు నష్టపోతున్నారని ఆ యాజమాన్యాలు వాటికి సానుకూలంగా వ్యవహరిస్తూ ప్రైవేటు పాఠశాల విద్యార్థులను నష్ట పరిచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికీని సరిపోయే వసతులున్నప్పటికీ పాఠశాలలకు ఎగ్జామినేషన్ సెంటర్ ఇవ్వడం సరైంది కాదని తక్షణమే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైతే మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలోనే పదవ తరగతి పరీక్షలను రాసే విధంగా జిల్లా విద్యాశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతాము,జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.



వికారాబాద్ ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విధి విధానాలపై హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు, హౌసింగ్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లకు పలు సూచనలు సలహాలు చేశారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి,వి,గౌతం వికారాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా 2,57,664 ఇండ్ల కొరకు దరఖాస్తులు వచ్చాయని, 2,46,479 దరాఖాస్తులను పరిశీలనాకై చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వే పనులు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే తిరిగి పరిశీలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి ఎ.కృష్ణయ్య, డిఈ , ఏఈ లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్

## బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం-కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్

రామగుండం,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బరుపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బలహీనవర్గాల కష్టాలు తెలుసుకున్న అగ్ర నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే తప్పకుండా కులగనను చేపిస్తామని బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని చెప్పిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే బీసీ కులగనన చేపట్టి అదే విధంగా కొన్ని ఏళ్లుగా ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన అంశాన్ని కూడా అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకం అని లిక్కర్ రాణి కవిత ట్విట్టర్ పిట్ట కేటీఆర్ బీసీలకు మరియు బహుజనులకు జరుగుతున్న న్యాయాన్ని చూసి ఓర్చుకోలేక దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా దొంగే దొంగ అన్నట్టు గా వారు వ్యవహరిస్తున్న తీరు ఖండిస్తున్నామని తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రాంత మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మన శాసనసభ్యులు బీసీ బిడ్డ అనునిత్యం బీసీల కోసం పనిచేసే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో తప్పకుండా ప్రతి బహుజనుడికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంతర్గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంద్రు హనుమాన్ రెడ్డి మాజీ ఎంపీపీ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్ రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ ఎంపీటీసీ కొక్కెర రమేష్



మాజీ సర్పంచ్ కొమురెల్లి యాదవ్ గుంట లక్ష్మణ్ గుంట బాపు బరపటి తిరుపతి మర్రి రాజ్ కుమార్ లగిశెట్టి రాకేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్యామ్ సంతోష్ ఊరేటి మహేష్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం

హసన్ పర్తి,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : భారతీయ జనతా పార్టీ హసన్పర్తి మండలం హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు పాల్గొని పార్టీ నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవలే ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు, మహిళలకు, రైతన్నలకు, యువతకు, ఎమ్మెస్ ఎంఈ లకు లాభం చేకూర్చే విధంగా మరియు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.

వడ్డీ లేని రుణ పథకం, అర్బన్ చాలెంజ్ ఫండ్, ఉపాధి హామీ పథకం, గ్రామీణ సడక్ యోజన, ఆసరా పింఛన్లు, పట్టణ రూరల్ ఆవాస్ యోజన వీటికి ఎన్నో వేల కోట్ల రూపాయలు నిధుల్లో కేటాయించడం జరిగింది.

కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకొని ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని వారు కోరారు.



ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమార స్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్,దాసరి రాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చేకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్,సీనియర్ నాయకులు దాది మధుసూదన్, గంట సత్యం, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, పెద్దమ్మ నరేష్,శీలం బిక్షపతి, ఆర్మీ శ్రీనివాస్,మీసరకొండ సాంబయ్య, కందుకూరి శ్రీకాంత్,కుంభకర్ సాయి,నంద రవితేజ,సిహెచ్ మహేందర్, బాలగని రవీందర్ గౌడ్ రామిశెట్టి రమేష్ సానుగంటి రమేష్ మారం రాజేష్ వెలిగేటి రంజిత్ రెడ్డి, కోహెడ రాజు గణేష్, స్వామి, శ్రీకాంత్, రాజు యాదవ్ శివకృష్ణ రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర నూతన సిఐగా బాధ్యత స్వీకరించిన కే,శ్రీనివాస్ కు ఘన సత్కారం

## నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్




మేడ్చల్ జిల్లా కీసర మండలం,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ కే, శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు తదనంతరం ఎస్ఐ లు లక్ష్మణ్,నాగరాజు లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ మండలంలో కొంతమంది యువత మద్యం మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని వారు కోరారు. మండలంలో జరిగే కొన్ని నేరాలను అదుపు చేయాలని మనవి చేశారు..భద్రత భరోసా కల్పించాలని పోలీసు శాఖ అంటే శ్రీరామరక్ష లాగా ఉండాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ సీఐ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం 24గం, లు అందుబాటులోనే ఉంటాను. ఏదైనా ఆపద వస్తే, అవసరమైతే అర్ధరాత్రి కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాది మురళి నాయక్, శ్రీనివాస్, నాయకులు షేక్ మౌలా,జరుపల హరి నాయక్, మహేందర్ నాయక్, కే అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మసూద్ స్మారక క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్ ప్రారంబించిన మనాలి ఠాకూర్



రామగుండం,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మసూద్ స్మారకార్థం రాయదండి గ్రామంలో ఘనంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్. ఈ టోర్నమెంట్‌ను రామగుండం నియోజకవర్గ స్థాయి నాయకులు ఎం.డి. వాసిమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈక్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై, తొలి టాస్ వేసి మ్యాచ్ ప్రారంబించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక మరియు మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని, ఈ రకమైన టోర్నమెంట్లు కొత్త టాలెంట్‌ను వెలికితీసేందుకు మంచి అవకాశం కల్పిస్తాయని అన్నారు. అలాగే, మసూద్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన స్ఫూర్తిగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, పాలకుర్తి మండల ప్రెసిడెంట్ ముక్కెర శ్రీనివాస్, ఎండి గౌస్ బాబా, ప్రేమ్, చింటూ, రవి, మెరాజ్, నరేష్, శారు స్థానిక నాయకులు, క్రికెట్ ప్రేమికులు, యువత తదితరులు పాల్గొన్నారు

# వనదేవతలు అడవిలో ఉన్నందున జాతర నిర్వహణకు అనుమతి ఇవ్వండి

## - ఫారెస్ట్ రేంజర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన గిరిజన ఆదివాసీలు




చంద్రుగొండ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారక్క వనదేవతల జాతర నిర్వహణకు అనుమతి ఇవ్వాలంటూ ఆదివాసి గిరిజనులు, సమ్మక్క సారక్క జాతర కమిటీ నిర్వాహకులు, బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎల్లయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ... ఎన్నో ఏళ్లుగా వనదేవతలైన సమ్మక్క- సారలమ్మ జాతరను ప్రతి సంవత్సరం బెండాలపాడు గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో గిరిజనుల సాంప్రదాయం ప్రకారం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉన్న వారందరూ తల్లులకు బోనాలు సమర్పించి తమ మొక్కులను సమర్పించుకుంటామని అన్నారు. వనదేవతల గద్దెలు అడవిలో ఉన్నందున జాతర నిర్వహించుకునేందుకు అనుమతిని ఇవ్వాలని గ్రామస్తులందరం ఫారెస్ట్ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఫారెస్ట్ అధికారులు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన పెద్దలు, జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.




# ఈసీఐఎల్ సౌత్ కమలానగర్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో కాప్రా మండల మహాసభలు

## ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్




మేడ్చల్ జిల్లా కాప్రా మండలం,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : మేడ్చల్ జిల్లా కాప్రా మండల మహాసభకి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే మూడు లక్షాలను సాధించేవరకు ఉద్యమిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ 1970 సంవత్సరంలో పూరుడుపోసుకొని విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఛాంపియన్ లగా పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. దేశంలోని ప్రఖ్యాత కలిగి ఉన్న జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లాంటి ఎన్నో యూనివర్సిటీ లలో ఎస్ఎఫ్ఐ విజయ డంక ముగిస్తుందని అన్నారు, దేశానికి ముప్పు లాంటి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పోరాడుతున్నాము అని తెలియజేశారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రాలను తిప్పి కొడుతామని హెచ్చరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానంపై అడుగులు వేయాలని విద్యారంగానికి బడ్జెట్ అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం అవుతాము అని అన్నారు. కాప్రా మండలంలో ఉన్న విద్యారంగ సమస్యలపై, ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టం కై పోరాటం రూప పొందించాలని అన్నారు. కాప్రా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలు ఏర్పాటుకై పోరాడుతాం అన్నారు.చర్లపల్లి, కాప్రా, నాచారం లాంటి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ఐటిఐ కళాశాల మొత్తం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కాప్రా మండల మహాసభ లో కాప్రా మండల నూతన కమిటీ 19 మందితో ఎన్నుకోవడం జరిగింది.

# చిన్ననాటి బీజాలే... ఫలాలనిస్తాయి

నియమబద్ధంగా చదవడం, నియమబద్ధంగా పనిచేయడం,నియమబద్ధంగా జీవితాన్ని గడపడం,ఇవన్నీ క్రమశిక్షణకు గొప్ప తార్కాణాలు.

ఒక్క వాక్యంలో చెప్పాలంటే,క్రమశిక్షణ అంటే సక్రమమైన ప్రవర్తనను కలిగి ఉండటమే! వాస్తవానికి క్రమశిక్షణ అందరికీ అవసరమే.ముఖ్యంగా బాల్యం నుంచే క్రమశిక్షణా విలువలను కలిగి ఉండేలా చూడాలి. ఎందుకంటే,చిన్నప్పుడు క్రమశిక్షణ అలవడటం చాలా సులువు. ఇక అదే దారిలో పయనిస్తారు.బాల్యం నుంచే క్రమశిక్షణతో జీవితాన్ని గడిపిన వారు ఉన్నత శిఖరాలను అధిరోహించారు.కొందరు చరిత్ర సృష్టిస్తే,మరికొందరు చరిత్రను తిరగరాశారు.దీనికంతటికి వారంతా నియమబద్ధ జీవితాలను క్రమశిక్షణతో నిర్వహించడమే ఏకైక కారణం.

చిన్ననాటి నుండే క్రమశిక్షణ విలువలు అలవరితే వారి భావి జీవితాలు బాగుపడతాయి.చిన్నప్రాయంలోనే ఆత్మవిశ్వాసం,కార్య సాధన,పరోపకారం, స్వయం పోషకత్వం, నిగ్రహం, త్యాగం,జీవ కారుణ్యం, సమాజ సేవ లాంటి సుగుణాలు చిన్నారుల్లో పెంపొందిస్తూ,ఒకసారి వీటికి బీజం పడిందంటే ఇక తిరిగే ఉండదు.అందుకే చిన్ననాటి నుండే పిల్లలలో క్రమశిక్షణ విలువలు పెంపొందించే కృషి నిరంతరం కొనసాగాలి.దీనికై మొదట తల్లిదండ్రులే బాధ్యత వహించాలి. మరీ ముఖ్యంగా తల్లే మరింత చొరవ చూపాలి.ఎందుకంటే తల్లే మొదటి గురువు.తదుపరి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మొదటగా క్రమశిక్షణ విలువలను పెంపొందించాలి.పెద్దలను గౌరవించడం,తల్లిదండ్రుల పట్ల పూజ్య భావం,గురువులను గౌరవించడం,ఉన్నది ఉన్నట్లుగా చెబుతూ సత్యాన్ని పలకడం.మంచి అలవాట్లను వివరిస్తూ ఆచరించేలా చేయాలి. చిన్ననాట నాటిన బీజాలే మహావృక్షాలై ఫలాలను ఇస్తాయి.మంచి బీజాలు అయితే మంచి ఫలాలు,చెడు బీజాలు అయితే చెడు ఫలాలు ఇది సర్వసాధారణమే.అందుకే బాలురు నడవవలసిన త్రోవను విధిగా వారికి నేర్పాలి,చూపాలి.అదే త్రోవలో నడిచేలా కృషి చేయాలి.దీంతో ఖచ్చితంగా ప్రయోజకులౌతారు.చిన్నారుల్లో క్రమశిక్షణ విలువలను పెంపొందించాలంటే మొదట తల్లిదండ్రులు,ఉపాధ్యాయులే ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలి.క్రమశిక్షణ విలువలను వారు కలిగి ఉంటే కచ్చితంగా బాగుపడతారు.ఇందులో సందేహాలకు తావే లేదు.దీనికి విరుద్ధంగా ఎవరు పట్టించుకోకుండా మంచి చెడుల గురించి చెప్పకుండా వారి పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే,చదువులలో వెనుక పడుతూ సోమరిపోతులుగా,జులాయిలుగా, రౌడీలుగా,బాధ్యతారాహిత్యంగా తయారయ్యే పరిస్థితి దాపురిస్తుంది.దాంతో సమాజానికి కడుభారంగా మారుతూ,అనేక దుశ్చర్యలకు పాల్పడుతుంటారు.ఇలాంటివన్నీ మనం గమనిస్తూనే ఉన్నాం కదా.!

దీనికై నా జీవితంలో ఎదురైన ఒక అనుభవం.సుమారు 12 ఏళ్ల క్రితం ఒక ప్రభుత్వ సర్వే కి వెళ్ళినప్పుడు ఒక ఇంటికి వెళ్లి,అట్టి కుటుంబానికి చెందిన పిల్లోడిని మీ అమ్మానాన్నగార్లు ఉన్నారా? అని అడిగితే,సదురు పిల్లోడు వారితో నీకేం పని అంటూ నిర్లక్ష్యంగా జవాబు ఇచ్చాడు.ఇలాగే మరో ఇంటికి వెళ్లి అదే ప్రశ్న అడిగితే,ఆ కుటుంబం యొక్క పిల్లోడు రండి కూర్చోండి సార్,వారిని పిలుస్తానంటూ మర్యాదగా ప్రవర్తించాడు.ఈ రెండు గృహాల వ్యత్యాసాలను ఒకసారి గమనించండి.

గతేడాది యాదృచ్ఛికంగా ఆ రెండు గృహాల వివరాలను సేకరిస్తే,మొదటి గృహపు అడ్రస్సు లేదు.రెండో గృహంలోని పిల్లలంతా చక్కగా ఉన్నత చదువులను అభ్యసిస్తున్నట్లు తెలుసుకున్నాను.ఇది కేవలం క్రమశిక్షణ విలువలను పాటించడం వల్లనే సాధ్యమవుతుందని స్పష్టం అవుతుంది.అందుకే మొదట చిన్నారుల్లో క్రమశిక్షణ విలువలను పెంపొందించేలా తల్లితండ్రులు,ఉపాధ్యాయులు ఉమ్మడి కృషి జరపాలి.క్రమశిక్షణతో విలువలు పెరుగుతుంది. ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది.వ్యక్తి కావచ్చు,వ్యవస్థ కావచ్చు,ఏదైనా సరే!రాణించాలంటే విధిగా క్రమశిక్షణ చోటు చేసుకోవాల్సిందే!దండన ముఖ్యం కాదు. వాస్తవాలను వివరిస్తూ, విశ్లేషిస్తూ,ప్రవర్తనలో మార్పు తెచ్చేలా కృషి చేయాలి.ప్రవర్తనలో మార్పు వస్తే ఇక పరివర్తనే!ఇదే అభివృద్ధికి సూచి.

ఇదంతా చిన్నప్రాయంలోనే జరగాలి.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించాలి. పిల్లల మానసిక వికాసానికి,జ్ఞానాభివృద్ధికై సాధ్యమయ్యే రీతుల్లో సకల చర్యలను తీసుకోవాలి.విష సంస్కృతికి దారి తీసే టీవీ,సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలి. అవి 'స్లో పాయిజన్' గా మారుతూ హింస, ద్వేషం, అసూయ, జవాబుదారీతనం లేమి,నిర్లక్ష్యం,విచ్చలవిడి బ్రతుకులకు దారితీస్తాయి.సెల్ఫోన్ ప్రభావంతో చదువులో పూర్తిగా వెనుకబడిన వారు అనేకులు.పెడద్రోవ పడేవారు ఉన్నారు తస్మాత్ జాగ్రత్త!మంచి అలవాట్లు,మంచి ఆలోచనలు,మంచి పనులు ఇలాంటి మంచి పైనే దృష్టి సారించేలా చేయాలి.దీనికై నాకు గుర్తుకు వచ్చిన ఒక యదార్థ సంఘటన (ఎక్కడో చదివిన గుర్తు ).

ఒక కరుడుగట్టిన నేరస్తునికి ఉరిశిక్షను అమలు చేసే క్రమంలో నీ చివరి కోరిక ఏంటని అడుగుతారు.వాడు తన తల్లిని చూడాలంటాడు.అబ్బో తల్లి పై ప్రేమ అంటూ వెంటనే అతని తల్లిని పిలుస్తారు.తల్లిని చూసిన వెంటనే తల్లి వద్దకు పరిగెత్తి మీద పడి చెవిని కొరికేస్తాడు.ఈ పరిస్థితిని గమనించిన పోలీసులు వెంటనే వాడిని విదిలించి వాడిని దూరం చేస్తూ ఎందుకు ఇలా చేశావురా అని ప్రశ్నిస్తూ రెండు తగిలిస్తే వాడు వెక్కివెక్కి ఏడుస్తూ,సార్ నేను చిన్నతనంలో పక్కింటి స్టీల్ సామాను దొంగలిస్తే మా అమ్మ ఏమి అనలేదు. ఆ పని తప్పని చెప్పలేదు.అది తప్పని చెప్పకుండా నన్ను వదిలేసింది. అందుకే నాకు ఈ దుర్గతి అంటూ విలపిస్తాడు.ఆనాడే దొంగతనం చేయడం పాపం,తప్పని చెబితే నేను చేసే వాడిని కాదు.ఇలా తయారయ్యే వాడిని కాదంటూ ఏడుస్తాడు.ఇది యదార్థ సంఘటన.అవును ఖచ్చితంగా చిన్ననాడే మంచి బుద్ధులు మంచి అలవాట్లు నేర్పాలి.ఈ విషయంలో తల్లితండ్రులు మరీ ముఖ్యంగా తల్లే పూర్తి బాధ్యత వహించాలి.తదుపరి పాఠశాలలో సైతం అందుకు కృషి జరగాలి.క్రమశిక్షణ బలవంతంగా రుద్దినట్లుగా కాకుండా,ఆత్మగౌరవానికి,ఆత్మ శక్తికి సంబంధించిన జీవిత ధ్యేయంగా ఉండేలా అలవర్చుకునేలా చేయాలి. ఇక వాళ్ళ భవిష్యత్తు వాళ్లపైనే ఆధారపడుతూ అభివృద్ధి బాటలో పయనిస్తారు.మరోసారి మనవి చేస్తున్నా. ఈ విషయంలో తల్లితండ్రులు,పెద్దలు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి.



డాక్టర్. యం. ప్రభుదయాల్
మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ యూనివర్సిటీ,జీవిత సభ్యుడు ఐ ఏ టి ఇ,మండల విద్యాశాఖ అధికారి
:కొత్తగూడెం.

# మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు , వేయి గొంతులు పిలుపు మేరకు...

## పుల్ల ఫ్యామిలీ ఛారిటీ సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ....



కమలాపూర్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : ఈ రోజు కమలాపూర్ నూతన బస్టాండ్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరవ మంద కృష్ణ మాదిగ లక్ష డప్పులు వేల గొంతులు పిలుపు మేరకు పుల్ల ఫ్యామిలీస్ చారిటీ సంస్థ ఆద్వర్యంలో కమలాపూర్ మండల గ్రామాల డప్పు కళాకారులకు 300 వందల డప్పులు పంపిణీ చేయడం జరిగింది.. తరువాత బస్టాండ్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో భారీ ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ చైర్మన్ పుల్ల శ్రీనివాస్ రిటైర్డు ఏసిపి పుల్ల సంజీవ్ గాయకులు మిట్టపల్లి సురేందర్, సీనియర్ నాయకులు పుల్ల కొమురయ్య, పుల్ల కిషన్, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్, పుల్ల వినోద్ కుమార్, పుల్ల కుమార్, పీహెచ్డీ పుల్ల రాజేష్, పుల్ల రాజు, మరియు అన్ని గ్రామాల నుంచి డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరు ఇనారు..

# ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కు పాదం మోపండి.:ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్ ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో గాజుల రామారాం డివిజన్లో సర్వే నెంబర్ 329/1,307 మరియు చిన్న బంధం కుంట మరియు మద్దెల చెరువు నందు ప్రభుత్వ భూముల/చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ ఆక్రమణ అక్రమ నిర్మాణం అధికార పార్టీ నేతల పాత్ర పై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎమ్మార్వో కి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడమే కాకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ జయశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల ఆక్రమణలో అధికార పార్టీ నేతలు పాత్ర మరియు గత సంవత్సర కాలంగా సర్వేనెంబర్ 329/1 ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమ నిర్మాణమే కాకుండా చిన్న బంధం కుంట చెరువు ఏప్రిల్ బఫర్ జోన్ ఆక్రమణపై మరియు సర్వేనెంబర్ 307 ఇంకా కాంపౌండ్ వాళ్ళని అనుకొని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ మట్టితో నింపివేయడం చిన్న చిన్న నిర్మాణాలు విద్యుత్ స్తంభాలు మీటర్ల మంజూరు పై చర్యలు తీసుకోవాలని ఈ రెండు సర్వే నెంబర్లు నందు ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమ నిర్మాణాలు మరియు మట్టితో నింపడం వంటి ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణకు అధికార పార్టీ చోటానేత రాష్ట్ర అసెంబ్లీ స్థాయి నాయకుల పేర్లు చెప్పుతూ పాల్పడడం చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ నేతలు కూడా ప్రభుత్వ భూములను కాపాడడంలో చిత్తశుద్ధి చూపించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మధ్యల చెరువు నందు ఆక్రమణ అక్రమ నిర్మాణాలు మరియు కుల సంఘాలకు చెరువు ఎఫ్ టి ల్ లో కేటాయింపులపై గతంలో నామా మత్రపు చర్యలు తీసుకోవడం వల్ల మళ్లీ నిర్మాణాలు మొదలైన అని అంతేకాకుండా, చెరువులో మళ్లీ మట్టితో నింపుతూ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎమ్మార్వో ని పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసి కోరడం జరిగింది. కావున కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో గాజుల రామారాం నందు ప్రభుత్వ భూముల కబ్జాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం కాకుండా కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ మరియు జయశంకర్ గౌడ్ మరియు చందు, అరుణ్ రావు, ముఖేష్ కోరడం జరిగింది

# కమలాపూర్ ఎంజెపి బాలుర ఎక్స్పోజర్ విసిట్...




కమలాపూర్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్ ఆధ్వర్యంలో పిఎం శ్రీ పథకంలో భాగంగా ఎక్స్పోజర్ విసిట్ నిర్వహించారు. 700 మంది విద్యార్థులతో 12 బస్సుల్లో వరంగల్ నగరంలోని వెయ్యి స్తంభాల గుడి, జంతు ప్రదర్శనశాల, కాకతీయుల కోటలోని కుష్ మహల్, కూడా పార్కు, లేషన్ షో సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు చారిత్రక కట్టడాలు జంతువుల జీవన విధానాల గురించి తెలపడం కోసం పీఎం శ్రీ పథకంలో భాగంగా ఈ ఎక్స్పోజర్ విసిట్ ని నిర్వహించడం జరిగిందన్నారు... విద్యార్థులు పాఠ్యాంశాలలో ఉన్న చారిత్రక కట్టడాల గురించి ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడంతో మరింతగా అభ్యసనకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ మంగా, డిడబ్ల్యూ సరిత, హెల్త్ సూపర్వైజర్ దీప, ఎన్సిసి ఏఎన్ఓ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# వెంకటాచారి గుండె పోటుతో మృతి

**- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**


**- 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన సంఘం అధ్యక్షుడు**

చంద్రుగొండ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన సీనియర్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోము వెంకటాచారి (60) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు.. సోము వెంకటాచారి మండలం ప్రజలకు సుపరిచితుడు మండలంలో ఎక్కడ ఎలక్ట్రిషన్ పని ఉన్న సైకిల్ మీద వెళ్లి తక్షణమే సమస్యను పరిష్కరించేవాడు. మృతుడికి బార్య నాగేశ్వరమ్మ , ఇద్దరు సంతానం ఉన్నారు. వెంకటాచారి కి మండల ప్రైవేటు ఎలక్ట్రిషన్ సంఘం నాయకులు నివాళులర్పించి సంఘం తరఫున ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆసిఫ్ రూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇవాళ అర్పించిన వారిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, కొడకండ్ల వెంకటరెడ్డి, తుమ్మలపల్లి సురేష్, దారా వెంకటేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ, మేడ మోహన్ రావు, నరుకుల్ల వాసు, సూర వెంకటేశ్వర్లు, నరకుల్ల అప్పాజీ, మెకానిక్ చారి, మల్లెం వెంకటేశ్వర్లు, నరుకుల్ల భద్రయ్య, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు ఇస్లావత్ వీరన్న, తదితరులు పాల్గొని ఇవ్వాలనిపించారు.





# ఒంట్లో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ని కరిగించుకోండి ఇలా





హెల్త్ న్యూస్,05 ఫిబ్రవరి( క్రాంతిన్యూస్ ): కొలెస్ట్రాల్ ఉంటే మనకి వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా, గుండెసమస్యల వంటి ప్రమాదకర సమస్యలొస్తాయి. వీటి నుంచి తప్పించుకునేందుకు మన డైట్‌లో మార్పులు చేయాలి. అందుకోసం ముఖ్యంగా, మనం వాడే వంట నూనెలు మార్చాలి.

కొన్ని రోజుల క్రితం గానుగ పట్టిన వంట నూనెలు వాడేవారు. ఇవి ఆరోగ్యానికి మంచివి. పైగా ఎలాంటి కల్తీ ఉండవు. మనంతట మనమే తయారుచేసుకుని వాడేవాళ్ళం. కానీ, ఇప్పుడు మార్కెట్లోకి రకరకాల నూనెలు వచ్చాయి. పల్లీ, నువ్వుల నూనె, సన్‌ఫ్లవర్ ఆయిల్, రైస్ బ్రాన్ ఆయిల్ బాబోయ్.. ఈ నూనెలు మంచివి. లైట్‌గా ఉంటాయి. గుండెకి చాలా మంచివంటూ యాడ్స్‌లో చూసి వాటినే వాడడం మొదలెట్టాం. కానీ, ఇందులో నిజాలు చాలా తక్కువ. మరి ఏ నూనెలు వాడితే కొలెస్ట్రాల్ తగ్గి గుండెకి మంచిదో తెలుసుకోండి.

ఫ్లాక్స్ సీడ్ ఆయిల్

ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అనేవి గుండెకి, ఆరోగ్యానికి ఎంత మంచివో అందరికీ తెలిసిందే. ఇవి ఎక్కువగా ఉండే అవిసెల్లోనే.. అందుకే, ఈ అవిసె నూనె కూడా వాడొచ్చు. దీనిని వాడడం వల్ల కూడా చెడు కొలెస్ట్రాల్ చాలా వరకూ తగ్గుతుంది. ఇప్పుడు చెప్పిన ఆయిల్స్ అన్నీ కూడా చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. అయితే, వీటితో పాటు మీరు చాలా విషయాలని గుర్తుపెట్టుకోవాలి. ఆయిల్ తక్కువ పరిమాణంలో తీసుకోవడం, వర్కౌట్ చేయడం, మంచి నిద్ర, మంచి ఆహారం వంటివి ఫాలో అయితే చాలా వరకూ రిజల్ట్ ఉంటుంది.

కొబ్బరినూనె

కొబ్బరినూనె కూడా వంటలకి చాలా మంచిది. స్మోక్ పాయింట్ పరంగా వీటిని 200 డిగ్రీల వరకూ వేడి చేయొచ్చు. పూరీ, పకోడీ, పరాఠాలు వంటి డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ కోసం వీటిని వాడొచ్చు. రుచి కాస్తా డిఫరెంట్‌గా ఉంటుంది. అయితే, ఫ్రైడ్ ఫుడ్స్‌లో రుచి మరీ అంతగా తెలియకపోవచ్చు. అయినా మనకి ఆరోగ్యం కావాలంటే ఆ రుచికి కూడా మనం అలవాటు పడతాం.

ఆలివ్ ఆయిల్

ఈ ఆయిల్ చూడ్డానికి చాలా థిక్‌గా ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌లో మోనోశాచ్యురేటెడ్ ఫ్యాట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఈ నూనెని అంతకు ముందు ఎక్కువగా వాడేవారు కాదు. కానీ, ఇందులోని గుణాలు తెలిశాక చాలా మంది వంటలకి దీనినే వాడుతున్నారు. సలాడ్, మీట్, వెజిటేబుల్స్‌పై కాస్తా వేసుకుని కూడా తింటున్నారు. విదేశాల్లో అయితే, ఈ నూనెని మరింత ఎక్కువగా వాడుతున్నారు. దీనికి కారణం ఇందులోని హెల్దీ ఫ్యాట్స్. అందుకే, ఈ నూనె వాడొచ్చు.

నువ్వుల నూనె

నువ్వుల నూనెని ముందు రోజుల నుంచి మన పెద్దలు వాడేవారు. ఇందులో మోనో శాచ్యురేటెడ్, పాలీ అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని వాడడం వల్ల గుండె సమస్యలు తగ్గుతాయి. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. వీటిని ఎక్కువగా పచ్చళ్లలోనూ వాడతారు. కాబట్టి, ఈ నూనెని కూడా వాడొచ్చు. ఈ నువ్వుల నూనెని వాడడం వల్ల బరువు కూడా తగ్గుతారు.

వాల్‌నట్ ఆయిల్


వాల్‌నట్ ఆయిల్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఈ నూనెని సలాడ్స్, లైట్‌గా ఫ్రై చేసే ఫుడ్స్‌కి చాలా బెస్ట్. రెగ్యులర్‌గా ఈ నూనె వాడితే చెడు కొలెస్ట్రాల్ ఆటోమేటిగ్గా తగ్గుతుంది. ఈ ఆయిల్ ప్రతీ సూపర్‌మార్కెట్‌లోనూ దొరుకుతుంది. ఆన్‌లైన్ కూడా అందుబాటులో ఉంటుంది. అయితే, లేబుల్ పూర్తిగా చదివాకే తీసుకోండి.

పల్లీ నూనె

పల్లీనూనెలో కూడా అద్భుత గుణాలున్నాయి. ఇవన్నీ కూడా చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి. వీటిని రెగ్యులర్‌గా కూడా మనం వంటల్లో వాడొచ్చు. అయితే, పరిమాణం ఎంత వేస్తున్నామనేది చాలా ముఖ్యమని గుర్తుంచుకోండి.

# ఫూల్ మఖనాలు ఎంతో మేలు చేస్తాయి..!

హెల్త్ న్యూస్,05 ఫిబ్రవరి( క్రాంతిన్యూస్ ): తియ్యని వంటకాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఇంట్లో లేదా బయట ఫంక్షన్లలో, ఇతర ఎక్కడైనా సరే తీపి వంటకాలు కనిపిస్తే రుచి చూసే దాకా వదలరు. తియ్యని వంటకాలను చూడగానే చాలా మందికి నోట్లో నీళ్లూరతాయి. అయితే తియ్యని వంటకాల కోసం ఎక్కువగా ఫూల్ మఖనాలను ఉపయోగిస్తారు. వీటిని ఆయా వంటల్లో వేసినట్లు కూడా చాలా మందికి తెలియదు. ఇక ఫూల్ మఖనాలను చాలా మంది బయట మార్కెట్‌లో చూసే ఉంటారు. వీటినే లోటస్ సీడ్స్ అని, తామర విత్తనాలు అని కూడా అంటారు. తామర విత్తనాలను వేయించి వీటిని తయారు చేస్తారు. ఫూల్ మఖనాలు కాస్త ఖరీదు ఎక్కువగానే కలిగి ఉంటాయి.



అయితే ఇవి అందించే ప్రయోజనాలు మాత్రం అద్భుతమనే చెప్పాలి. ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధిక బరువు ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అలాగే వీటిల్లో క్యాలరీలు కూడా తక్కువగానే ఉంటాయి. వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండి ఉన్నట్లుగానే అనిపిస్తుంది. ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహారం పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తమ డైట్ ప్లాన్‌లో ఫూల్ మఖనాలను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. అలాగే వీటిని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫూల్ మఖనాలలో మెగ్నిషియం ఎక్కువగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే బీపీ అదుపులో ఉంటుంది. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**కిడ్నీ సమస్యలు ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఫూల్ మఖనాలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందట. హార్ట్ ఎటాక్‌లు రాకుండా చూసుకోవచ్చని చెబుతున్నారు. ఫూల్ మఖనాలను తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే పొటాషియం ఎక్కువగా ఉంటుంది కనుక కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. దీంతో కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఫూల్ మఖనాలను తింటే క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా నివారిస్తుంది. కనుక ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.

**వీరు తినకూడదు..**

అయితే ఫూల్ మఖనాలను తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలిగినప్పటికీ కొందరికి వీటిని తింటే పడవు. గ్యాస్, అజీర్తి, మలబద్దకం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఫూల్ మఖనాలను తినడం మానేయాలి. ఇక ఫూల్ మఖనాలను మోతాదులో తింటే ఏమీ కాదు. కానీ అధికంగా తింటే మాత్రం షుగర్ లెవల్స్ పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కనుక షుగర్ వ్యాధి ఉన్నవారు వీటిని తింటే అప్రమత్తంగా ఉండాలి. అలాగే కొందరికి వీటిని తింటే అలర్జీలు వచ్చే చాన్స్ ఉంది. ఫుడ్ అలర్జీ సమస్య ఉన్నవారు కూడా వీటిని తినకపోవడమే మంచిది. ఇక మిగిలిన ఎవరైనా సరే ఫూల్ మఖనాలను తినవచ్చు. దీంతో లాభాలను పొందవచ్చు.

# కొబ్బరి నీళ్లు పొరపాటున కూడా ఎవరు తాగకూడదో తెలుసా? ఎంత దూరంగా ఉంటే అంత మంచిది



హెల్త్ న్యూస్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరి నీళ్లు సహజంగా తీపిగా, తాజాగా, పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో, శక్తిని కాపాడటంలో సాయపడతాయి. శరీరంలో నీటి లోపాన్ని అధిగమించడానికి కొబ్బరి నీరు అద్భుత ఎంపిక. కొబ్బరి నీళ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది మీ శరీరం నుంచి అదనపు నీటిని, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. కొబ్బరి నీళ్లలో యాంటీఆక్సిడెంట్లు కూడా మెండుగా ఉంటాయి, ఇవి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే, ఆరోగ్య ప్రయోజనాలున్నప్పటికీ కొబ్బరి నీళ్లకి కొందరు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు ఎవరికి హానికరమో తెలుసుకుందాం.

**కిడ్నీ సమస్యలు :** కొబ్బరి నీళ్లలో పొటాషియం పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. ఒక కొబ్బరికాయలో దాదాపు 600 మి.గ్రా పొటాషియం ఉంటుంది. ఇది శరీరానికి చాలా అవసరం, కానీ మూత్రపిండాల సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఇది హానికరం. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు తమ శరీరాల ద్వారా అదనపు పొటాషియంను సరిగ్గా ఫిల్టర్ చేయలేరు. ఇది హైపర్‌కలేమియా (రక్తంలో అధిక స్థాయి పొటాషియం) కు దారితీస్తుంది. దీనివల్ల కండరాల బలహీనత, క్రమరహిత హృదయ స్పందన, తీవ్రమైన సందర్భాల్లో గుండెపోటు కూడా వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు

**లోబీపీ సమస్య :** కొబ్బరి నీళ్లు తాగడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, ఇప్పటికే తక్కువ రక్తపోటు ఉన్నవారు కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోకూడదు. ఎక్కువ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గుతుంది. ఇది తలతిరగడం, అలసట, మూర్ఛ వంటి సమస్యలకు దారితీస్తుంది. అందుకే లోబీపీ సమస్యతో బాధపడేవారు కొబ్బరి నీళ్లు తాగకండి.

**దయాబెటిస్:** కొబ్బరి నీళ్లలో సహజ చక్కెర అధిక మోతాదులో ఉంటుంది. ఇది కొబ్బరి నీళ్ల రుచికి తీపిని అందిస్తుంది. అయితే, ఈ చక్కెర దయాబెటిక్ రోగులకు మంచిది కాదు. వారికి సమస్యలను కలిగిస్తుంది. మధుమేహ రోగులు కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకుంటే వారి రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అంతేకాకుండా షుగర్ లెవల్స్ అదుపులో ఉండకపోవచ్చు. అందుకే దయాబెటిక్ రోగులు కొబ్బరి నీళ్లు తాగే ముందు వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది.

శస్త్రచికిత్సకు ముందు

**ఏదైనా శస్త్రచికిత్స :** చేయించుకోబోతున్నట్లయితే, కొన్ని రోజుల ముందు కొబ్బరి నీళ్లు తాగకూడదు. కొబ్బరి నీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్లు, ఖనిజాలు శరీర రక్తపోటు, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను ప్రభావితం చేస్తాయి. ఇది శస్త్రచికిత్స సమయంలో లేదా తరువాత సమస్యలను కలిగిస్తుంది. అందువల్ల, శస్త్రచికిత్సకు ముందు కొబ్బరి నీళ్లు తాగకుండా ఉండటం మంచిది.

**జీర్ణ సమస్యలు :** ఈ రోజుల్లో చాలా మంది కడుపులో గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు, మలబద్ధకం వంటి జీర్ణసమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి కొబ్బరి నీళ్లు ఎక్కువ తీసుకోకూడదు. ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవచ్చు. ఇప్పటికే ఇరిటబుల్ బవల్ సింగ్రోమ్ లేదా అల్సరేటివ్ కొలైటిస్ వంటి కడుపు సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్ళు జాగ్రత్తగా తీసుకోవాలి. అదనంగా, కొబ్బరి నీళ్లలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది.

అలెర్జీ సమస్యలు

కొంతమందికి కొబ్బరి లేదా కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు కొబ్బరి నీళ్లు తాగడం హానికరం. కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ, చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన సందర్భాల్లో అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీకు కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ ఉంటే, దూరంగా ఉండటమే మేలు.

క్రాంతి
గురువారం 06 ఫిబ్రవరి 2025
క్రీడలు
epaper.krtvnews.com

# అభిషేక్‌తో నాకు పోలికేంటి.. శుబ్‌మన్ గిల్ సీరియస్




స్పోర్ట్స్ న్యూస్ ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్): టీమిండియా వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సరికొత్త సవాల్‌కు సిద్ధమవుతున్నాడు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు అతడు రెడీ అవుతున్నాడు. రేపటి నుంచి మొదలయ్యే ఈ సిరీస్‌లో సత్తా చాటాలని అతడు అనుకుంటున్నాడు. ఇటీవల కాలంలో అటు రెడ్‌బాల్‌తో పాటు ఇటు వైట్‌బాల్ మ్యాచెస్‌లోనూ పూర్ పెర్ఫార్మెన్స్‌తో అతడు విమర్శలు మూటగట్టుకున్నాడు. దీంతో రంజీల బాట పట్టి అక్కడ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అదే ఫామ్‌ను కంటిన్యూ చేసి.. చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలని భావిస్తున్నాడు. వన్డే సిరీస్‌కు ముందు అతడు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. వాళ్లతో తనను పోలిస్తే ఊరుకోనన్నాడు

**అలా ఎవరూ కోరుకోరు!**

ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జట్టు ప్రిపరేషన్‌తో పాటు ఇతర విషయాల మీద స్పందించాడు. అదే తరుణంలో టీమ్‌లోని యంగ్‌స్టర్స్ మధ్య కాంపిటీషన్ గురించి కూడా రియాక్ట్ అయ్యాడు. అభిషేక్ శర్మ, యశస్వి జైస్వాల్‌తో తనను పోల్చొద్దని అన్నాడు. తమ మధ్య ఎలాంటి పోటీ లేదన్నాడు. వాళ్లిద్దరూ తన స్నేహితులని చెప్పాడు గిల్. దేశానికి ఆడుతున్నప్పుడు ప్రతి మ్యాచ్‌లో 100 శాతం ఎఫర్ట్ పెట్టడం ముఖ్యమని తెలిపాడు. అంతేగానీ ఓ ఆటగాడు బాగా ఆడొద్దని, ఫెయిల్ అవ్వాలని ఎవరూ కోరుకోరంటూ సీరియస్ అయ్యాడు శుబ్‌మన్.

**మా టార్గెట్ అదే!**

చిన్నప్పటి నుంచి అభిషేక్ తనకు తెలుసునని.. తామిద్దరం ఫ్రెండ్స్ అన్నాడు గిల్. జైస్వాల్‌తోనూ తనకు మంచి ఫ్రెండ్‌షిప్ ఉందన్నాడు. తమ ముగ్గురిలో ఎవరు ఆడుతున్నా బాగా పెర్ఫార్మ్ చేయాలనే కోరుకుంటామని, టీమ్‌ను గెలిపించాలనే టార్గెట్ పెట్టుకుంటామన్నాడు. ఎవరు జట్టులో ఉన్నా మిగతా వాళ్లు సపోర్ట్ చేస్తారని.. తమ మధ్య పోటీ కాదు స్నేహమే ఉందంటూ ఈ వాదనకు ఫుల్‌స్టాప్ పెట్టాడు గిల్. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ మీదా అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గత ఏడాదిన్నర కాలంలో హిట్‌మ్యాన్ ఆడుతున్న తీరు, గేమ్ స్టార్టింగ్ నుంచి అతడు హిట్టింగ్ చేస్తున్న విధానం హైలైట్ అని మెచ్చుకున్నాడు. రోహిత్ బ్యాటింగ్ టీమ్‌కు గేమ్ చేంజింగ్‌గా మారిందన్నాడు గిల్

# పోయిన చోటే వెతుక్కుంటున్న వరుణ్..

స్పోర్ట్స్ న్యూస్ ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్):పోయిన చోటే వెతుక్కోవాలని పెద్దలు అంటుంటారు. ఓడిపోయిన చోటే నిలబడి, తలబడి గెలుపు జెండా ఎగరేయాలని చెబుతుంటారు. ఇప్పుడు అదే పని చేస్తున్నాడు టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి. ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి చాలా మంది ఆటగాళ్లు వస్తుంటారు, పోతుంటారు. కానీ కొందరు మాత్రమే ఎన్ని అపజయాలు ఎదురైనా నిలబడి ఫైట్ చేస్తారు. అలాంటి వాళ్లే సుదీర్ఘ కాలంలో ఆటలో కొనసాగుతారు. వరుణ్ కూడా ఆ బాటలోనే నడుస్తున్నాడు. 2021లోనే భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ఈ మిస్టరీ స్పిన్నర్ 3 ఏళ్ల పాటు కనిపించకుండా పోయాడు. టీ20 వరల్డ్ కప్-2021లో టీమిండియా ఓటమిని కారణంగా చూపుతూ అప్పట్లో వరుణ్‌ను టీమ్‌లో నుంచి తీసేశారు.




**వేట మొదలు..**

వరుణ్ జూనియర్ కావడం, ప్రపంచ కప్‌లో సరిగ్గా రాణించకపోవడంతో అతడిపై వేటు పడింది. దీంతో రెండేళ్ల పాటు అతడు చాలా బాధపడ్డాడు. అయితే ధైర్యంగా నిలబడి మళ్లీ వేట మొదలుపెట్టాడు. స్పిన్‌లో మరిన్ని వేరియేషన్స్ నేర్చుకున్నాడు. బంతిని ఇంకా వేగంగా వేయడం ప్రాక్టీస్ చేశాడు. అలా ఐపీఎల్‌లో సక్సెస్ అయ్యాడు. అక్కడి నుంచి గతేడాది టీమిండియాలోకి కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అప్పటి నుంచి వచ్చిన ప్రతి అవకాశాన్ని రెండు చేతులా ఉపయోగించుకుంటున్నాడు.

**అదే ఐసీసీ టోర్నీలో..**

ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో 14 వికెట్లతో దుమ్మురేపాడు వరుణ్. దీంతో వన్డే సిరీస్‌లో అతడికి సర్‌ప్రైజ్ ఎంట్రీ దొరికింది. గాయంతో బాధపడుతున్న పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో వరుణ్‌ను సెలెక్ట్ చేసింది బీసీసీఐ. బుమ్రా ఇంకా కోలుకోలేదు కాబట్టి చాంపియన్స్ ట్రోఫీలో అతడు ఆడే అవకాశాలు లేనట్లేనని వినిపిస్తోంది. అతడి స్థానంలో వరుణ్ దుబాయ్ ఫ్లైట్ ఎక్కుతాడని సమాచారం. ఒకవేళ అదే జరిగితే అతడి కెరీర్‌లో అద్భుతమనే చెప్పాలి. ఎందుకంటే టీ20 వరల్డ్ కప్-2021తో ఎంట్రీ ఇచ్చి కనుమరుగయ్యాడు చక్రవర్తి. ఇప్పుడు అద్భుతంగా ఆడుతూ మళ్లీ ఐసీసీ టోర్నీలో ఆడే అవకాశం దక్కించుకునేలా ఉన్నాడు. ఐసీసీ టోర్నీలో పోగొట్టుకున్నాడు.. ఇప్పుడు అదే చోట అద్భుతంగా రాణించి తన ప్లేస్‌ను పర్మినెంట్ చేసుకునేలా ఉన్నాడనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. టీమ్‌లో నుంచి తీసేసినా పోరాడి పైకి లేచాడని.. అతడు విధిని ఎదిరించి ఈ స్థాయికి చేరుకున్నాడని అభిమానులు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.

# నా కోసం కాదు, దేశం కోసం ఆడుతున్నా.. దేశం తరుపున ఆడుతున్నా: పాండ్య

స్పోర్ట్స్ న్యూస్ ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్):టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ప్రస్తుతం ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కోసం సిద్ధమవుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సన్నాహకంగా ఈ సిరీస్ భారత్ కు ఉపయోగపడనుంది.




ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి మెగా టోర్నీకి టీమిండియా ఆల్ రౌండర్ పాండ్య కీలకం కానున్నాడు. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆడనుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఫిబ్రవరి 23 న మ్యాచ్ జరగనుంది. కీలక టోర్నీకి ముందు పాండ్య ఆత్మవిశ్వాసంతో ఉన్నట్టు తెలిపాడు. బుధవారం(ఫిబ్రవరి 5) ఐసీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎమోషనల్ కామెంట్స్ చేశాడు. " ఒత్తిడిని ఎవరు బాగా ఎదుర్కొంటారనేది ముఖ్యం. నేను హార్దిక్ పాండ్యా తరపున ఆడను. నా జట్టు తరపున ఆడుతాను. నా దేశం ఇండియా తరపున ఆడడమే నా లక్ష్యం. చివర్లో రెండు బంతులు ఆడినా.. 60 బంతులు బ్యాటింగ్ చేసినా టీమిండియాను గెలిపించడం పైనే నా దృష్టి ఉంటుంది. ఒత్తిడి సమయంలో బాగా ఆడిన వారికే విజయం దక్కుతుంది". అని హార్దిక్ పాండ్య చెప్పుకొచ్చాడు.

ఈ సందర్భంగా 2022 టీ20 ప్రపంచ కప్‌లో మెల్‌బోర్న్‌లో పాకిస్థాన్ పై జరిగిన ఉత్కంఠ మ్యాచ్ గుర్తుచేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో అభిమానులు ఇచ్చిన సపోర్ట్ మరవలేనని.. ఎంతో భావోద్వేగంతో కూడుకుందని పాండ్య అన్నాడు. ఈ మ్యాచ్ లో టీమిండియా 4 వికెట్ల తేడాతో గెలిచింది. ఆల్ రౌండర్ గా ఈ మ్యాచ్ లో పాండ్య అద్భుతంగా రాణించాడు. బౌలింగ్ లో మూడు వికెట్లు తీయడంతో పాటు.. బ్యాటింగ్ లో హాఫ్ సెంచరీతో రాణించాడు.

# అనుకున్నది సాధించాను.. టెన్నిస్‌కు మాజీ వరల్డ్ నెంబర్ 1 రిటైర్మెంట్

స్పోర్ట్స్ న్యూస్ ,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్):మాజీ వరల్డ్ నెంబర్ ప్లేయర్ సిమోనా హాలెప్ టెన్నిస్ కు రిటైర్మెంట్ ప్రకటించింది. మంగళవారం (ఫిబ్రవరి 4) తన స్వస్థలమైన రొమేనియాలో జరిగిన క్లజ్-నపోకా టోర్నమెంట్‌లో తొలి రౌండ్‌లోనే ఓటమి పాలైన తర్వాత ఆటకు వీడ్కోలు పలికింది. 33 ఏళ్ల హాలెప్ ప్రపంచ 72వ ర్యాంక్ లూసియా బ్రాంజెట్టి చేతిలో 6-1, 6-1 తేడాతో చిత్తుగా ఓడింది.



రిటైర్మెంట్ తర్వాత మాట్లాడుతూ.. "నాకు బాధతో పాటు ఆనందంగా కూడా ఉంది. ప్రస్తుతం రెండు భావోద్వేగాలు నాలో నన్ను వెంటాడుతున్నాయి. చక్కగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాను. ఒకప్పటిలా అత్యుత్తమ స్థాయిలోకి రావడానికి నా శరీరం సహకరించదు. వీడ్కోలు చెప్పడానికి ఇదే సరైన సమయం అని భావిస్తున్నా. ఈ రోజు నా ప్రదర్శన బాగా లేకపోయినా నా కోసం మీరందరూ వచ్చినందుకు ధన్యావాదాలు". అని హాలెప్ ఎమోషనల్ అయింది.

"నేను ప్రపంచ నంబర్ వన్ స్థానానికి చేరుకున్నాను. గ్రాండ్ స్లామ్ టైటిళ్లను గెలుచుకున్నాను. టెన్నిస్ ఆటలో నేను కోరుకున్నదంతా సాధించాను. నేను ఇప్పటికీ టెన్నిస్ ఆడగలను. కానీ ఒకప్పటిలా అత్యున్నత స్థాయిలో పోటీ పడటానికి చాలా ఎక్కువ సమయం పడుతుంది". అని హాలెప్ తన కెరీర్ గురించి మాట్లాడింది. హెలెప్ తన కెరీర్ లో రెండు గ్రాండ్ స్లామ్స్ గెలుచుకుంది. 2018 లో ఫ్రెంచ్ ఓపెన్.. 2019 లో వింబుల్డన్ సింగిల్స్ టైటిల్ తన ఖాతాలో ఉన్నాయి. గత నెలలో ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వాలిఫైయింగ్ నుండి వైదొలిగింది.

# సినిమా న్యూస్



## పాయల్ ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్.. మంగళవారం సినిమా సీక్వెల్ వచ్చేస్తోంది



మూవీ న్యూస్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్ ) : టాలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి డైరెక్షన్ లో గత ఏడాది వచ్చిన "మంగళవారం" సినిమా సూపర్ హిట్ అయ్యింది. సైకలాజికల్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్లో తెరకెక్కిన ఈ సినిమాకి థియేటర్స్ లో అలాగే ఓటిటిలో కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో ఆర్ఎక్స్100 మూవీ ఫేమ్ పాయల్ రాజ్ పుత్ మెయిన్ లీడ్ పాత్రలో నటించింది. తెలుగు హీరో, కమెడియన్ ప్రియదర్శి, దివ్య పిళ్ళై, నందిని శ్వేత, రవీంద్ర విజయ్, చైతన్య, తదితరులు ప్రధాన తారాగణంగా నటించారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ అజినీష్ లోకనాథ్ మ్యూజిక్, బీజియం అందించాడు. ఈ సినిమా రిలీజ్ అయ్యి ఇటీవలే సంవత్సరం కావడంతో మేకర్స్ మంగళవారం సినిమా సీక్వెల్ ని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలో ఇప్పటికే దర్శకుడు అజయ్ భూపతి మంగళవారం 2 స్క్రిప్ట్ పనులు పూర్తిచేసి షూటింగ్ పనులు ప్రారంభించడానికి ముహూర్తం చూస్తున్నట్లు సమాచారం. అయితే మంగళవారం సినిమా ని దర్శకుడు అజయ్ భూపతి నిర్మించాడు. దీంతో మంగళవారం 2 ని కూడా అజయ్ భూపతి నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నాడు. అలాగే ఈ సినిమాకి బడ్జెట్ మరింత పెంచి పాన్ ఇండియా లాంగ్వేజస్ లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు టాలీవుడ్ సినీ వర్గాల సమాచారం. దీంతో ఈ సినిమా గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలిసే అవకాశం ఉంది.

ఈ విషయం ఇలా ఉండగా హీరోయిన్ పాయల్ రాజపుత్ కి ఆర్ఎక్స్100 తర్వాత గత కొన్నేళ్లుగా సరైన హిట్ లేదు. దీంతో దాదాపుగా పాయల్ కెరీర్ ముగిసిపోతుందన్న సమయంలో మంగళవారం సినిమా హిట్ ఆమె కెరీర్ కి ఉపిరి పోసింది. ఇక దర్శకుడు అజయ్ భూపతికి కూడా ఆర్ఎక్స్100 తర్వాత మహా సముద్రం సినిమాతో ఫ్లాప్ ఎదురైంది. ఆ తర్వాత తీసిన మంగళవారం సూపర్ హిట్ కావడంతో మళ్ళీ కెరీర్ హిట్ ట్రాక్ ఎక్కింది. మరి మంగళవారం సినిమాతో ఆకట్టుకున్న అజయ్ భూపతి మంగళవారం 2తో ఎలా అలరిస్తాడో చూడాలి.

## రిలీజ్‌కు ముందే అజిత్ మూవీ రికార్డులు..

మూవీ న్యూస్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : స్టార్ హీరో అజిత్ కుమార్ లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్- విదాముయార్చి). ఈ మూవీ రేపు (ఫిబ్రవరి 6న) పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. మగిళ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. అజిత్‌కు జంటగా త్రిష నటిస్తోంది. ఈ సినిమాని తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్, సీడెడ్ లో శ్రీలక్ష్మీ మూవీస్ రిలీజ్ చేస్తున్నాయి.

స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్?గా రూపొందిన ఈ మూవీపై భారీ అంచనాలే ఉన్నాయి. రిలీజ్ దగ్గర పడుతున్న సౌండ్ అంతగా లేనేలేదు.. అంచనాలు ఎక్కువ ఎట్లా అంటారా? అందుకు కారణం లేకపోలేదు. హీరో అజిత్ కుమార్ కు తెలుగులో కూడా విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆయన నుండి ఒక సినిమా వస్తుంది అంటే తెలుగులో కూడా రికార్డ్ కలెక్షన్స్ వచ్చేస్తాయి. అందుకే ఆయన సినిమాలన్నీ తెలుగులో డైరెక్ట్ రిలీజ్ అవుతూ ఉంటాయి. అయితే అజిత్ కుమార్ ఒక డైరెక్ట్ తెలుగు సినిమా చేస్తే చూడాలని తెలుగు ఆడియన్స్ చాలా కాలంగా వెయిట్ చేస్తున్నారు. ఇన్నేళ్లకు వారి ఆశలకు పులిస్టాప్ పడింది. అందుకు తగ్గట్టుగానే రిలీజైన టీజర్, ట్రైలర్ విజువల్స్ ఆసక్తి పెంచాయి. అయితే, ఈ సినిమాకు సోషల్ మీడియాలో పెద్దగా ఎవరు చర్చించుకోకపోవడం వసూళ్లపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.




అంతేకాకుండా, తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా చూడటానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడం లేదని వినిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఫస్ట్ డే టిక్కెట్లు కూడా పెద్దగా బుక్ అవ్వలేదని టాక్. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కనీసం రూ.కోటి రూపాయల ఓపెనింగ్స్ కూడా అందుకోవడం కష్టమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికీ హీరో అజిత్ కు తెలుగులో మార్కెట్ ఉందా? లేదా ? అనేది రేపు తెలుస్తోంది.

## మాజీ భర్త మళ్లీ పెళ్లిపై సమంత షాకింగ్ కామెంట్స్.



మూవీ న్యూస్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్) : సమంతతో విడాకుల అనంతరం హీరో నాగ చైతన్య రీసెంట్‌గా మరో నటి శోభిత ధూళిపాలను వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించారు. సమంత మాత్రం ఇంకా సింగిల్‌గానే ఉంటుంది. ఆమెపై కూడా ఈ మధ్య రూమర్స్ బాగానే వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే మాజీ భర్త నాగ చైతన్య మళ్లీ పెళ్లి చేసుకోవడంపై సమంత మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంతకు వివాహ బంధం వదిలి వచ్చిన తర్వాత మీకెలా ఉంది? అలాగే మీ మాజీ భర్త మళ్లీ పెళ్లి చేసుకోవడంపై ఏమైనా అసూయ పడుతున్నారా? అనేలా ప్రశ్నలు ఎదురయ్యాయి. ఈ ప్రశ్నలకు సమంత చాలా మెచ్యూరిటీగా జవాబు ఇచ్చింది. వాస్తవానికి చైతూతో విడిపోయిన తర్వాత ఇలాంటి ఇంటర్వ్యూలలో ఆమె షాకింగ్ కామెంట్స్ చేసింది. గదిలో ఇద్దరూ ఉన్నప్పుడు చేతిలో కత్తి ఉంటే.. ఘోరాలు జరిగిపోయేంతగా తమ మధ్య వాతావరణం ఉండేదని ఆ మధ్య చెప్పిన సమంత.. ఆ తర్వాత కూడా ఇలాంటి ఆరోపణలు చాలానే చేసింది. రీసెంట్‌గా కూడా 'అవసరం లేకపోయినా.. అత్యధికంగా దేని కోసం ఖర్చు పెట్టారు' అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. 'మాజీ భర్తకు ఖరీదైన గిఫ్టులు ఇచ్చా'నంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అయిన విషయం తెలిసిందే.

ఇప్పుడు తన తాజా ఇంటర్వ్యూలో మాత్రం అలా కాంట్రవర్సీకి చోటివ్వలేదు కానీ.. ఓ విషయాన్ని మాత్రం క్లారిటీగా చెప్పేసింది. ముందుగా వివాహ బంధం వదిలిన అనంతరం జీవితాన్ని కొనసాగించడంపై మాట్లాడుతూ.. 'ఆ బంధం నుండి బయటకు రావడానికి చాలా అంటే చాలా శ్రమించాను' అని చెప్పుకొచ్చింది సమంత. మీ మాజీ భర్త మరో పెళ్లి చేసుకుని వివాహబంధంలోకి అడుగుపెట్టడంపై మీకు ఏమైనా అసూయగా ఉందా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'అసూయ.. నా జీవితంలో దాని కసలు తావులేదు. అసూయే అన్ని అనర్థాలకు కారణమని భావిస్తాను నేను. అందుకే నా జీవితంలో అసూయ భాగం కావడాన్ని అస్సలు అంగీకరించను" అని సమంత చాలా స్పష్టంగా తెలిపింది. ఆమె చెప్పిన దానిని బట్టి చూస్తే.. చైతూ మళ్లీ పెళ్లి చేసుకున్న విషయాన్ని ఆమె ఎప్పుడో వదిలేసిందనేది అర్థమవుతోంది.

## హిమాలయాల్లో బిజినెస్ స్టార్ట్ చేసిన స్టార్ హీరోయిన్..




మూవీ న్యూస్,05 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్ ) : 'నా చిన్ననాటి కల ఎట్టకేలకు ప్రాణం పోసుకుంది. హిమాలయాల ఒడిలో నా చిన్న కేఫ్. ది మౌంటెన్ స్టోరీ.. ఇదొక ప్రేమకథ" అంటూ క్యాప్షన్ రాశారు. హిమాలయ పర్వతా ప్రాంతాల్లో ఒక్కసారైనా పర్యటించాలనేది చాలా మంది చిరాకాల కోరిక. మరికొందరు లైఫ్ లో అక్కడే ఒక చిన్న ఇల్లు కట్టుకొని అక్కడే జీవితాంతం స్పెండ్ చేయాలని కోరుకుంటారు. కానీ.. ఓ నటి హిమాలయాల్లో బిజినెస్ స్టార్ట్ చేసింది. అది తన చిన్ననాటి కల అని చెప్పుకొచ్చింది. ఇప్పటికే ఈ బిజినెస్ లో శిల్పాశెట్టి, మలైకా అరోరా, మౌనీరాయ్, రకుల్ ప్రీత్ సింగ్ వంటి స్టార్ హీరోయిన్లు ఉన్నా.. ఈమె స్టార్ట్ చేసిన బిజినెస్ వెరీ స్పెషల్. తాజాగా బాలీవుడ్ యాక్ట్రెస్, ఎంపీ కంగనా రనౌత్ తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికరమైన పోస్టులను షేర్ చేసింది. ఆమె హిమాలయాల్లో 'ది మౌంటైన్ స్టోరీ' పేరుతో ఓ కేఫ్ ని స్టార్ట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆమె రెస్టారంట్ ఫొటోలను షేర్ చేశారు. ఈ ఫోటోలకు ఆమె "నా చిన్ననాటి కల ఎట్టకేలకు ప్రాణం పోసుకుంది. హిమాలయాల ఒడిలో నా చిన్న కేఫ్. ది మౌంటెన్ స్టోరీ.. ఇదొక ప్రేమకథ" అంటూ క్యాప్షన్ రాశారు. దీంతో ఫ్యాన్స్ అందరు ఆశ్చర్యపోతూ.. అభినందిస్తున్నారు. ఈ రెస్టారంట్ ఫిబ్రవరి 14 నుండి ప్రారంభం కానుంది. ఇందులో మోడ్రన్ అభిరుచులకు అనుగుణంగా నేటివ్ ఫుడ్ లభించనుంది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com